31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 25 డిసెంబర్ 2025 | పేజీలు : 8

## జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 24:** ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన పండుగని కలెక్టర్ పేర్కొన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ప్రేమను పంచుకోవడం, సేవాభావంతో మానవత్వాన్ని కాపాడుకోవడం ఎలా అన్న విషయాలను క్రీస్తు బోధనలు తెలియజేస్తాయని తెలిపారు. జిల్లా ప్రజలంతా క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని, పరస్పర సహోయార్ధంతో, శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రజలకు ఏసుక్రీస్తు దీవెనలు ఉండాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

### అమృత్ 2.0 పథకంలోని

## పనులను వేగవంతం చేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, డిసెంబర్ 24:** మున్సిపాలిటీల్లో జనాభా పెరుగుతున్న ద ృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు ఉండకూడదన్న ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమ ృత్ 2.0 పథకం క్రింద నిధులు మంజూరు చేయగా ఈ పథకం కింద వాటర్ ట్యాంక్లు, వాటర్ సంప్, పైప్ లైన్లు నిర్మిస్తున్నారు. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో పనులు కొనసాగుతున్న నేపథ్యంలో బుధవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్ కోరుట్ల మున్సిపల్ పరిధిలో అన్బుత్ 2.0 పథకం క్రింద నిర్మిస్తున్న పనులను మరియు లే అవుట్, బయో మైనింగ్ లో భాగంగా డంప్ యార్డులను పరిశీలించారు. ఈ పరిశీలనలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ ఈఈ, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు

**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 24:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుపేదలందరికి దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు అందజేయడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి హాజరై పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి పట్టణంలో మొదటి విడతలో 104 మందికి, రెండవ దఫాగా మరో 68 మంది నిరుపేద లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందించామని, ఇంకా దరఖాస్తులు చేసుకున్న అర్హులైన పేదలకు ఇళ్ళు మంజూరు చేస్తామని -2లో

## రైతులు సంఘటితం కావాలి





**-ధాన్యాలు ఆహార ఉత్పత్తుల నిల్వకు శీతల గిడ్డంగులు అత్యంత ఆవశ్యకం**

**-మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ**

కరీంనగర్, డిసెంబర్, 24 : రైతులు స్వయం సమ ృద్ధి సాధించినప్పుడే గ్రామీణ ప్రాంతాల అభివ ృద్ధి తద్వారా దేశాభివ ృద్ధి సాధ్యపడుతుందని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు.కరీంనగర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో బుధవారం గ్రామీణ కిసాన్ మేళాను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ పట్టణీకరణ ప్రభావం వ్యవసాయరంగంపై తీవ్రంగా పడుతుందన్నారు.పట్టణాల్లో అర,కొరా వేతనాల కోసం వెంపర్లాడే బదులు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయంపై ఆధారపడి అంతకన్నా ఎక్కువగానే సంపాదించే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక, సాంకేతిక పద్ధతులను రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు.గ్రామీణ ఉత్పత్తుల నిలువ కోసం శీతల గిడ్డంగుల ఏర్పాటు అత్యంత -2లో

### మారుమూల ప్రాంతాల్లో

## 108 అంబులెన్స్ సేవలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 24:** మారుమూల ప్రాంతాల్లో సైతం 108 సేవలు కల్పిస్తున్నామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో 108 అంబులెన్స్ వాహనాన్ని బుధవారం రాత్రి మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ హయాంలో ప్రారంభమైన 108 అంబులెన్స్ సేవలు కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రవేశపెట్టిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏదైనా ప్రమాదం జరిగినచో, అలాగే గర్భిణీలకు వసతి కల్పించేందుకు, అత్యవసర పరిస్థితుల్లో ఈ వాహనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఒకప్పుడు ఏదైనా ప్రమాదం సంభవించినచో ఎవరు కూడా తీసుకెళ్లేవారు కాదని దీంతో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచనతో 108 సేవలు ప్రారంభమయ్యాయి అని పేర్కొన్నారు. అలాగే రేవంత్ సర్కార్ సైతం గ్రామాల్లో సేవలందించేందుకే మారుమూల గ్రామాల్లో 108 వాహనాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు. అలాగే 108 అంబులెన్స్ లో పూర్తిస్థాయిలో ఎమర్జెన్సీ సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, ఏఎంసి వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, ముత్తారం దొడ్డ బాలాజీ, పాల్గొన్నారు.

## స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా న్యాయవాది సాయిని మల్లేశం



**చురకలు విలేఖరి,కరీంనగర్, డిసెంబర్, 24 :** సెంట్రల్ గవర్నమెంట్ న్యాయ విభాగ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా కరీంనగర్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం నియమితులయ్యారు.ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందరరేగా సాయిని మల్లేశం మాట్లాడుతూ భారత ప్రభుత్వ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా తనకు అవకాశం కల్పించిన కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులుబండిసంజయ్‌కి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

## ఆపదలో అండగా ఉంటాం... ఆదుకుంటాం...



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 24 :** ఆపదలో ఆదుకోవడమే తమ కర్తవ్యమని గుండారం నూతన సర్పంచ్ జంగిలి పోచాలు మరియు భవాని మాత యూత్ సభ్యులు పేర్కొన్నారు.బుధవారం రాత్రి మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేశారు.ఇటీవల కాలంలో గ్రామానికి చెందిన కందుకూరి లక్ష్మీబాయి మరణించగా వారి కుటుంబానికి భవాని యూత్ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తమ వంతు సహాయంగా బియ్యంతో పాట 2000/- రూపాయల నగదు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భవానీ సభ్యులైనజంగిలిపోచాలు(గుండారంసర్పంచ్)గుర్రాల రాకేష్ బాణాల కుమారస్వామి నంది హరీష్గుర్రాల వంశీ దండే రజినీకాంత్ కొలిపాక లిఖిత్ రాచకొండ మారుతిపిడుగు అజయ్ పిడుగు ఆకాష్ పిడుగు చంద్రకాంత్ గోనెల రాంచరణ్అనవేన రాజకుమార్ పాల్గొన్నారు.

# పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**మొదటి పేజీ తరువాయి...**
పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం గడిచిన రెండేళ్ళలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తుందన్నారు. ముఖ్యంగా మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా ఇంద్ర మహిళాశక్తి, వడ్డీలేని రుణాలు అందిస్తూ మహిళా సాధికారత కు కృషి చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ నూతనంగా రేషన్ కార్డులు ఇవ్వడం, రేషన్ కార్డులపై సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 400 చదరపు అడుగుల స్థలం కూడా లేనివారి కోసం ఉన్న చిన్న స్థలంలోనే రెండు ఫ్లోర్లు వేసుకోవడానికి వెసులుబాటు కల్పిస్తూ ప్రభుత్వం జీఓ విడుదల చేసిందన్నారు. వారంలో రెండురోజులు ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను స్వయంగా సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి తెలిపారు. పాలన భాధ్యతలు చేపట్టిన రెండేళ్ళలో ఇన్ని మంచి పనులు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ సంపూర? మద్దతు తెలుపాల్సిందిగా మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఇంటి నిర్మాణం కోసం ఇసుక, మట్టి ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణీ, ఏఎంసి చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాసరావు, తహసీల్దార్ ఏరుకొండ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఎస్.దినేష్, పెముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు వేముల నాగలక్ష్మి, జక్కు పద్మ, సంఘనబట్ల సంతోషి, లబ్దిదారులు, మహిళలు పాల్గొన్నారు.

# రైతులు సంఘటితం కావాలి

**మొదటి పేజీ తరవాయి....**
ఆవశ్యకం అన్నారు. ఫలితంగా రైతులు తమ ఉత్పత్తులకు అధిక ధర వచ్చినప్పుడు విక్రయించుకునే అవకాశం కలుగుతుందన్నారు. మనిషి ఆరోగ్యానికి పరీక్షలు ఎలా ముఖ్యమో, అధిక దిగుబడుల కోసం భూసార పరీక్షలు అంతే ముఖ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూసార పరీక్షలను ఉపయోగించుకోవడంలో తెలంగాణ రైతాంగం వెనుకబడి ఉండడం దురదృష్టకరం అన్నారు. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్రం అనేక పథకాలను తీసుకువచ్చిందని, స్వయం సహాయక బృందాలలోని మహిళలకు డ్రోన్ల నిర్వహణపై శిక్షణ ఇప్పిస్తుందని చెప్పారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టంలో గతంలో ఉన్న లోపాలను ప్రభుత్వం సవరించి కొత్త చట్టానికి రూపకల్పన చేసిందని తెలిపారు. నూతన చట్టం ద్వారా గ్రామీణ పేదల ఉపాధికి ఎలాంటి నష్టం ఉండబోదన్నారు. రైతుల వ్యవసాయ పెట్టుబడుల కోసం కేంద్రం పీఎం సమ్మాన్ యోజన కింద నేరుగా వారి బ్యాంకు అకౌంట్లో నిధులు జమ చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.ఈ సందరరేగా మేళాలో ఏర్పాటుచేసిన అనేక యంత్రాలు, సీడ్స్, డైరీ, ఆర్గానిక్ స్టాల్స్ ఆయన సందర్శించారు. కిసాన్ జాగరణ అధ్యక్షుడు, మేళా నిర్వాహకుడు పొలసాని సుగుణాకర్ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రజల ఆర్థిక,సామాజిక పరిస్థితి రోజు రోజుకు దిగజారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి ఫలాలు గ్రామీణ ప్రజలకు అందటం లేదని, ఫలితంగా యువత వ్యవసాయ రంగం,చేతివృత్తుల వైపు మరలకుండా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలను ఆశిస్తూ నగరాలు, పట్టణాలకు వలసలు వెళున్నారని చెప్పారు. ఈ పరిణామం రాబోయే రోజుల్లో దుష్పరిణామాలకు దారితీస్తుందన్నారు.

గ్రామీణ ప్రజల ఆర్థిక, సామాజిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కిసాన్ జాగరణ్ మంచ్ వరుసగా గత మూడేళ్లుగా కిసాన్ మేళాలను నిర్వహిస్తూ వస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాజేశ్వర రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం కొరకు ఇలాంటి మేళా నిర్వహించడం హర్షనీయం అన్నారు. మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృషా?రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాన్ని కూడా లాభదాయకంగా మార్చాలనే ప్రయత్నాన్ని కిసాన్ గ్రామీ ణ మేళా ప్రతిబింబిస్తుందన్నారు. ఇలాంటి గ్రామీణ మేళాలు, రైతులను చైతన్య పరిచే కార్యక్రమాలు మరిన్ని జరపవలసిన అవసరం ఉందని తెలిపారు. డైరీ చైర్మన్ రాజేశ్వరరావు మాట్లా డుతూ కరీంనగర్ డైరీ 12000 సభ్యత్వంతో ప్రారంభమై ప్రస్తుతం లక్షకుపైగా రైతుల భాగస్వామ్యంలో తెలంగాణలోనే అత్యధిక పాలు, పాల ఉత్పత్తులు వ్యాపారం చేసే సంస్థగా ఎదిగిందని తెలిపారు.

# నా భర్తను ఇండియాకి రప్పించండి సారూ





**కామారెడ్డి, డిసెంబర్, 24 :** మానసిక వైద్యం, మానవతా సహాయం కోరుతూ 'సీఎం ప్రవాసీ ప్రజావాణి'లో వినతి.ఎడారి దేశంలో ఆశ్రయం, ఆహారం లేక రోడ్లపై భిక్షాటన చేస్తున్న గిరిజన కార్మికుడు కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం పెరుమాల్ల గ్రామానికి చెందిన గిరిజన కార్మికుడు మాలోత్ శ్రీరాం ప్రస్తుతం యూఏఈ రాజధాని అబుదాబి లోని ముసఫా ప్రాంతంలో ఆశ్రయం, ఆహారం లేక రోడ్లపై భిక్షాటన చేస్తూ జీవిస్తున్న హృదయవిదారక ఘటన వెలుగులోకి వచ్చింది. లేబర్ క్యాంప్ (కార్మికుల నివాస సముదాయం) లోకి తిరిగి ప్రవేశాన్ని నిరాకరించిన కంపెనీ యాజమాన్యం అమానవీయంగా వ్యవహరించడమే దీనికి కారణంగా ఆరోపణలు ఉన్నాయి.ఈ విషయమై బాధితుడి భార్య సునీత మంగళవారం (23.12.2025) హైదరాబాద్‌లోని 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట వినతిపత్రం సమర్పించారు. ఈ వినతిని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఎం. మదన్ మోహన్ రావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి లకు ప్రతులు అందజేశారు.మంద భీంరెడ్డి వెంట రాగా, బాధితుడి భార్య సునీత 'సీఎం ప్రజావాణి' ఇంచార్జి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జి. చిన్నారెడ్డిని కలిసి తన ఆవేదనను వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన చిన్నారెడ్డి తగిన చర్యలు తీసుకోవాలని సీఎం ముఖ్య కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి వి. శేషాద్రికి లేఖ రాశారు. ఇదిలా ఉండగా, శ్రీరాంను స్వదేశానికి పంపించే ప్రయత్నాల్లో అబుదాబిలో నివసిస్తున్న తెలంగాణ సామాజిక సేవకురాలు, వేములవాడకు చెందిన ప్రియా సింగిరెడ్డి కంపెనీ యాజమాన్యం, భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేస్తు న్నారు. యూఏఈలోని వరల్డ్ స్టార్ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ కంపెనీలో క్లీనర్ వీసాపై నవంబర్ 11న అబుదాబి కి చేరుకున్న మాలోత్ శ్రీరాం, మతిస్థిమితం కోల్పోయి నవంబర్ 13న ముసఫా ప్రాంతం లోని కంపెనీ లేబర్ క్యాంప్ నుంచి అదృశ్యమయ్యారు. సుమారు నెల రోజుల తర్వాత ఆయనను ఎవరో తిరిగి క్యాంప్‌కు చేర్చినా, కంపెనీ యాజమాన్యం ఆయనను లోపలికి అనుమతించకుండా అమానుషంగా వ్యవహరించింది.దీంతో ప్రస్తుతం శ్రీరాం ఆశ్రయం, ఆహారం, కనీస మానవ గౌరవం లేకుండా రోడ్లపై జీవిస్తున్నాడు. తిండి కోసం భిక్షాటన చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా, కంపెనీ అతనిపై 'అబుస్కాండింగ్' (పారిపోయాడు) అనే కేసు నమోదు చేసింది. అతడిని స్వదేశానికి పంపడానికి, 'డిపోర్ట్' (దేశ బహిష్కరణ) చేయడం కోసం 4,500 దిర్హములు (సుమారు ?1.10 లక్షలు) జరిమానా చెల్లించాలని కంపెనీ డిమాండ్ చేస్తోంది.శ్రీరాం స్వగ్రామంలో ఉన్న సమయంలో సంప్రదాయ ప్రకృతి సహజ పానీయాలైన తాటి, ఈత కల్లు సేవించే అలవాటు కలిగి ఉన్నారు. ఆయన సేవించిన కల్లులో నిషేధిత మత్తు పదార్థాలు కలిపి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. యూఏఈలో అలాంటి పానీయాలు లభించకపోవడం వల్ల తీవ్ర మానసిక ఒత్తిడి ఏర్పడి ఉండవచ్చని భావిస్తున్నారు. అయితే, ఇది వైద్య నిపుణుల ద్వారా మానసిక వైద్య పరీక్షలు, టాక్సికాలజీ ఆధారాలతో నిర్ధారించవలసిన అంశం.భారత్‌లో కుటుంబ సభ్యుల సమక్షంలో తక్షణ వైద్య చికిత్స, పునరావాసం కల్పించాల్సిన అత్యవసర అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని, న్యూఢిల్లీ లోని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, అబుదాబి లోని భారత రాయబార కార్యాలయం ద్వారా తగిన చర్యలు తీసుకొని, శ్రీరాంను సురక్షితంగా, త్వరితగతిన హైదరాబాద్‌కు తీసుకురావడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని అతని భార్య సునీత విజ్ఞప్తి చేశారు. తమది అత్యంత పేద కుటుంబమని, కంపెనీ డిమాండ్ చేస్తున్న భారీ జరిమానా గానీ, స్వదేశానికి తీసుకురావడానికి కావలసిన ఖర్చులు గానీ భరించే స్థితిలో తాము లేమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# రేషన్ బియ్యం తీసుకోవాలంటే ఇక్కట్లు

**-ప్రత్యేక కేంద్ర ఏర్పాటు చేయ్యాలని తహశీల్దార్‌కు వినతి**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం డిసెంబర్ (24) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వడ్డెర కాలనీ , డబుల్ బెడ్ రూమ్ కాలనీలలో నివాసం ఉంటున్న ప్రజలకు ప్రతినెల రేషన్ బియ్యం గ్రామంలో నుండి తీసుకొచ్చేందుకు ఇబ్బంది అవుతున్నదని ఇదే ప్రాంతాలలో రేషన్ బియ్యం పంపిణీ చేయాలని కోరుతు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో తహసీల్దార్ వరప్రసాద్ కు బుఈ వినతి పత్రం అందించేశారు.

ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పిట్టల వంశీ, గోపాల్ విక్రమ్, సంజయ్, శ్రీను, బాబా, ఆనంద్ ,నవీన్ ,సాజిత్ ,సమీర్ ,ఉదయ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

**-ప్రజల సమక్షంలో ప్రమాణ స్వీకారంలో గోదుర్ సర్పంచ్ బండి రాజేష్**





**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం డిసెంబర్ (24) :** సమిష్టిగా అందరం కలిసి గ్రామన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుదామని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదుర్ గ్రామ సర్పంచ్ బండి రాజేష్ అన్నారు. బుధవారం నుతన పాలకవర్గంతో కలిసి గ్రామ ప్రజలు,మహిళలు,యువకులు ర్యాలి నిర్వహించారు.ఈసందర్భంగా పంచాయతీ పాలకకర్గం ర్యాలిలో కోళటం,డప్పు చప్పులతో ఎదుర్కొంటు గ్రామ పంచాయతీ కార్యలయంలో పాలకవర్గం ప్రజల సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. అనతరం పలువురు సర్పంచ్ రాజేష్, ఉపసర్పంచ్ ఓంకారి లక్ష్మణ్,వార్డుల సభ్యులను శాలువలతో ,పులామాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భం గా సర్పంచ్ రాజేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం సమిష్టి గా ఎకతాటిపైన ఉండి అన్నిరంగలలో గ్రామన్ని అభివృద్ధి చేసుకుందమ న్నారు. ఈకార్యక్రమంలో మహిళలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ చెరువులో

# గుర్తు తెలియని మృతదేహం



**-కుడిచేతిపై మౌనిక మల్లేష్ చాతిపై అమ్మ నాన్న పేరుతో పచ్చబొట్టు**

**చురకలు విలేఖరి,రాయికల్, డిసెంబర్ 24 :** రాయికల్ పట్టణ శివారులోని చెరువులో 32 నుండి 40ఏళ్ల మధ్య వయస్సు కలిగిన యువకుడి మృతదేహన్ని స్థానికులు బుధవారం సాయంత్రం కనుగొన్నారు.స్థానికుల సమాచారంతో చెరువు వద్దకు చేరుకున్న పోలీసులు యువకుడి మృతదేహన్ని వెలికి తీయగా మృతదేహం ఛాతిపై అమ్మ నాన్న, కుడి చేతిపై మౌనిక మల్లేష్ అనే పచ్చ బొట్టు ఉందని ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు.మృతి చెందిన యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడా? లేదా హత్యకు గురయ్యాడా? అనే వివరాలు తెలియాల్సి ఉంది. అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.ఎవరికైనా మృతుడి వివరాలు తెలిస్తే తమకు తెలియజేయాలని కోరారు.

## ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి



**-మంత్రి శ్రీధర్ బాబు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 24 :** మంథని నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు మంథని నియోజకవర్గ ప్రజలపై ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం మంథని నియోజకవర్గ పరిధిలోని మహాదేవ్ పూర్ మండల కేంద్రంలోని నాగేంద్ర గిరి శ్రీ ఆనంద ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల సమక్షంలో అభిషేకం నిర్వహించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... అయ్యప్ప స్వామి వారి కృప రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కోరుకున్నారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులకు అధిక లాభాలు రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించి నట్లు మంత్రి తెలిపారు. అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సర్పంచ్, ఉపసర్పంచ్‌లను సన్మానించిన మాజీ ఎంపిపి



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం డిసెంబర్ (24) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం గ్రామపంచాయతీ సర్పంచిగా ఎన్నికైన బద్దం గోపి,ఉప సర్పంచ్‌గా ఎన్నికైన నాంపల్లి రమేష్‌ను బుధవారం ఇబ్రహీంపట్నం మండలం మాజీ ఎంపిపి జాజల భీమేశ్వరి-జగన్ రావు దంపతులు నుతనంగా గెలుపోందిన వారిని శాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు మండల మాజీకో ఆప్షన్ సభ్యులు ఏలేటి చిన్నారెడ్డి ,నాయకులు జెడి సుమన్, వాడు సభ్యుడు రాకేష్ మార్పక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి రూ. 50వేల విరాళం

**-దమ్మన్నపేట అభివృద్ధికి రూ.50 వేల చెక్కును అందించిన న్యాయవాది పాదం తిరుపతి**



**చురకలు విలేకరి, గొల్లపల్లి, డిసెంబర్ 24 :** గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామ అభివృద్ధి పనుల కోసం బిఆర్ ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది పాదం తిరుపతి రూ.50 వేల విరాళం అందజేశారు. బుధవారం దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ గా ముదాం గౌతమి జానారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందరరేగా గ్రామ అభివృద్ధి కోసం చొరవ చూపుతూ పాదం తిరుపతి తన తల్లిదండ్రులు పాదం రాజవ్వ, రాజయ్య జ్ఞాపకార్థం రూ. 50 వేల చెక్కును నూతన పాలక వర్గానికి అందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృషా?రెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ ఐలయ్య, ఉపసర్పంచ్ మామిడిపల్లి శ్రీమతి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు హాజరయ్యారు.

## వెల్గటూర్ ఎస్సి కాలనీలో కొత్త బోర్ మోటార్ ప్రారంభించిన సర్పంచ్



**చురకలు,విలేఖరి,వెల్గటూర్, డిసెంబర్ 24 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం 10వ వార్డు ఎస్సీ కాలనీ లోబోర్ మోటార్ పాడవడంతో బుధవారం నూతన సర్పంచ్ బండమీది కవితగోపి కొత్త బోర్ మోటార్ ఏర్పాటు చేసి ప్రారంభించి ప్రజలు నీటి కోసం పడుతున్న ఇబ్బందులు తీర్చారు. ఆధ్వర్యంలో బుధవారం నూతన బోర్ మోటార్ ను ప్రారంభించారు. రాబోయే వేసవి కాలం దృష్ట్యా కాలనీ వాసులకు నీటి ఇబ్బంది కలగకుండా చర్య లు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపా రు.ఈకార్యక్రమంలోఉపసర్పంచ్ గంద్ర ప్రతాప్ రావు,గ్రామవార్డు సభ్యులు గుండాటి సందీప్ రెడ్డీ, బందెలనర్సయ్య, రంగుసుజాత, ఎర్రోళ్ల దీపక్ కుమార్, కస్తూరి సుమలత, ద్యావనపెల్లి శిరీష, ఎనగందుల నరేష్, ఎస్సి కాలనీ వాసులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జీవోను సవరించాలి

**-అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి**
**-జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి**
**-ఈనెల 27న జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమాలు**
**-టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా**



**చురకలు విలేఖరి,ఇల్లంతకుంట, డిసెంబర్, 24 :** అర్హులైన ప్రతి జర్నలిస్టుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు దక్కేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం అనంతగిరి రిజర్వాయర్ వద్ద బుధవారం యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశ ప్రారంభంలో వివిధ కారణాలవల్ల ఇటీవల మరణించిన జర్నలిస్టులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.అనంతరం లాయక్ పాషా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని ,మీడియా అకాడమీ ను డిమాండ్ చేశారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 252 ద్వారా జర్నలిస్టులకు తీరని నష్టం వాటిల్లుతుందని వెంటనే ప్రభుత్వం జీవో ను సవరించాలని కోరారు. లేనియెడల ఈనెల 27న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు జిల్లావ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులను ఏకం చేసి నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం అల్లం నారాయణ నేతృత్వంలోని టీయూడబ్ల్యూజే సంఘం ఎల్లప్పుడూ పోరాటం చేసిందనీ,రాబోయే రోజుల్లో జర్నలిస్టుల పక్షాన ఉద్యమాలు చేస్తుందని భరోసా ఇచ్చారు. యూనియన్ సభ్యులకు టియుడబ్ల్యూజే హెచ్ 143 ఐడి కార్డులను అందజేశారు.మండలాల వారిగా సంఘ బలోపేతం ,సభ్యుల సంక్షేమం, హక్కుల సాధన కోసం కలిసికట్టుగా ముందుకు సాగాలని సూచించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సామల గట్టు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా టెంజు అధ్యక్షులు ఇరుకుల్ల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి అజీమ్ లతోపాటు జిల్లా కార్యవర్గం సభ్యులు, ఇల్లంతకుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాజు, గుర్రాల మోహన్, శ్రీనివాస్ ,పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్య బలోపేతం చేయాలి

**-2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలి**
**-టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి**

**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 24 :** ప్రభుత్వ విద్య బలోపేతం చేయాలని, 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం డిసిఇబి భవనంలో నిర్వహించిన టి.ఎస్ యుటిఎఫ్ జగిత్యాల జిల్లా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలను బలోపేతం చేసే బాధ్యత లు ప్రతి ఉపాధ్యాయుడు తీసుకోవాలని సమాజంతో మమేకమై పాఠశాల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ప్రభుత్వ పాఠశాలలకు అత్యధిక సంఖ్యలో విద్యార్థులను వచ్చే విధంగా ప్రోత్సహించాలన్నారు. పెండింగ్ బకాయిలను పిఆర్సిని,5 డీఏలను, వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురుకుల,మోడల్ స్కూల్,కేజీబీవీ పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు.ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను మంజూరు చేయాలన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యా




యులకు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల అనుగుణంగా వెంటనే రాష్ట్ర ప్రభుత్వాలు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సభ్యులు సాయిలు,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుకోవేల శ్యాంసుందర్, అంబటి భూమేశ్వర్,జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ టి శ్రీనివాస్,కోశాధికారి ఓజ్జ శ్రీనివాస్,జిల్లా కార్యదర్శులు,పి వీ ప్రసాద్, గద్దల, శ్రీధర్, స్వర్ణలత ఓట్ కన్వీనర్ వేముల శ్రీనివాస్, చిరంజీవి మధుసూదన్ కృష్ణకుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### తన మరణానంతరం కుమారుడు ఇబ్బంది పడవద్దని....


# బ్రతికుండగానే తన సమాధి నిర్మించుకున్న ఇంద్రయ్య

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 24 :** పునరపి జననం.. పునరపి మరణం.. పుట్టిన ప్రతి ప్రాణి మరణించక తప్పదన్న ఈ నగ్న సత్యాన్ని గ్రహించారో..లేక తన అంతిమ ప్రయాణం ఆత్మీయులకు భారం కాకూడదని భావించారో కానీ..ఆ వృద్ధుని నిర?యం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మరణంపై మమకారంతో.. బతికుండగానే తన సమాధిని తానే నిర్మించుకున్న ఓ పండుటాకు కథ ఇది. జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన నక్క ఇంద్రయ్య వయసు 30 ఏళ్లు... ఆయనకు 20 ఎకరాల పొలం కూడా ఉంది... అయితే ఇంద్రయ్యది ఒక విలక్షణమైన ఆలోచన. 20 ఎకరాల భూమి ఉన్నా, రేపు తను కన్ను మూశాక, ఆఖరి మజిలీ కోసం



దాదాపు 12 లక్షల రూపాయల భారీ వ్యయంతో,మద్రాస్ మేస్త్రీల నైపుణ్యంతో తన పొలంలోనే ఒక గ్రానైట్ సమాధిని ప్రత్యేకంగా నిర్మించుకున్నారు. సాధారణంగా సమాధి పేరు చెబితేనే జనం భయపడతారు. కానీ ఇంద్రయ్యకు మాత్రం అది సేదతీరే చోటు. తన సమాధి నిర్మాణం పూర్తయిన కొద్ది రోజులకే భార్య దుబ్బవ్వ మరణించడంతో, ఆమెను అక్కడే సమాధి చేశారు. ఇప్పుడు ఆయన ప్రతిరోజూ ఆ సమాధుల వద్దకు వెళ్తారు. చుట్టుపక్కల శుభ్రం చేస్తారు, మొక్కలకు నీళ్లు పోస్తారు,అక్కడే కూర్చుని పాటలు పాడుకుంటారు. రేపు నేను లేకపోయినా నా కొడుకు ఇబ్బంది పడకూడదని ఆయన చెబుతున్న మాటలు చూస్తుంటే..మరణంపై భయం కంటే,కుటుంబంపై ఆయనకున్న మమకారమే స్పష్టంగా కనిపిస్తోంది. ఆస్తులు వెనకేసే లోకంలో తన ఆఖరి మజిలీని తానే సిద్ధం చేసుకున్న ఈ వృద్ధుడి ఆలోచన ఇప్పుడు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. మరణాన్ని భయంగా కాకుండా ఒక ప్రశాంతమైన ముగింపుగా చాటిచెబుతున్న ఈ వృద్ధుడి చర్య ఆధునిక సమాజానికి ఓ జీవిత పాఠం.

## చికిత్స పొందుతూ యువతి మృతి



**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 24 :** ధర్మపురి మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన సూతికట్ల నీరజ (20) డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతుంది. తల్లి ఖాళీగా ఉండటం ఎందుకు ఏదైనా పని చేయాలని మందలించగా, క్షణికావేశంలో నీరజ ఈనెల 17న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందినట్లు ధర్మపురి ఎస్సై జి. మహేష్ తెలిపారు. తండ్రి రాజన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసున్నామన్నారు.

## దుర్గంధం వెదజల్లుతున్న మురికి కాలువ



**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 24 :** ధర్మపురి మండలంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీలోని ఒకటో వార్డులోని ప్రధాన రహదారి వెంబడి ఉన్న మురికినీటి కాలువ దుర్గంధం వెదజల్లుతోంది. స్థానిక ప్రజలు పలుమార్లు పంచాయతీ సెక్రటరీకి మురికినీటి కాలువను శుభ్రం చేయాలని తెలిపిన 5 మాసాలుగా పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు.గ్రామ పంచాయితీ కార్యదర్శి హరీష్ ను వివరణ కోరగా ఒక వరుస క్రమంలో చేస్తున్నామని, ప్రస్తుతం ఇబ్బంది ఉన్న, మురికి కాలవకు వచ్చే సరికే స్థానిక ఎన్నికలు వచ్చాయని తియ్యడం ఆలస్యం అయిందని తెలిపారు.

## గొర్రెలు, మేకలకు నట్టల నివారణ శిబిరాలను వినియోగించుకోండి



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,డిసెంబర్ 24 :** పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నట్టల నివారణ శిబిరాలను గొర్రెల కాపరులు వినియోగించుకోవాలని పశు వైద్యాధికారి శ్రీప్రియ కోరారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం వెంకటాపూర్, రాంనూర్ గ్రామాల్లోబుధవారం 602 గొర్రెలు 82 మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణి చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు బిల్లకూరి తిరు పతి,ఐతే తిరుపతి,ఉప సర్పంచ్అల్లం శ్రీనివా స్ వార్డు మెంబెర్,అల్లం జగదీష్, వైద్య సిబ్బంది కర్రె.సంధ్య, ఆకుల నాగరాజు,నారాయణ, రాంకు మార్, అంజి, గొర్రెల పెంపకం దారులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మత్తులు చేయించిన సర్పంచ్



**చురకలు విలేకరి,బీర్పూర్,డిసెంబర్ 24 :** బీర్పూర్ మండల కేంద్రంలోని ఘాట్ రోడ్డు వర్షకాలంలో కురిసిన వర్షాలకు దెబ్బతిని గుంతలుగా మారగా, బుధవారం గ్రామ సర్పంచ్ ఎనుమట్ల హరీష్, కార్యదర్శి నరేష్,వార్డు సభ్యులు గోపి, ప్రసాద్, నరేష్,సతీష్, మహేందర్లు రోడ్డు మరమ్మత్తు పనులను చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు దెబ్బతినడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,దీంతో ఈ విషయం తమ దృష్టికి రాగా వెంటనే గుంతలను పూడ్చి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని తెలిపారు.

# సర్పంచ్ పద్మక్క నర్సయ్య సార్‌లకు ఘనంగా సన్మానం

**-సర్పంచ్ పద్మక్క నరసయ్య సారుకు వచ్చిన మెజార్టే వారి సేవానిరతిని చాటి చెప్పింది**
**-సీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 24 :** గంభీరావుపేట సర్పంచ్ పద్మ క్క నరసయ్య సార్‌కు వచ్చిన మెజార్టే వారి సేవానిరతిని చాటి చెప్పిందనిసీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్రెడ్డి పేర్కొన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా మల్లు గారి పద్మ నరసయ్య సార్ తెలంగాణ రాష్ట్రంలోనే 2500 అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా బుధవారం సీనియర్ జర్నలిస్టు బండారి బాల్రెడ్డి ఎల్లారెడ్డిపేట మండలం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు నందికిషన్ కార్యదర్శి మేఘి నరసయ్య సీనియర్ ఆర్ఎంపి వైద్యులు వనం ఎల్లయ్య, రావుల ముత్యం రెడ్డి,శాలువాలు కప్పి పుష్పగుచ్చాలిచ్చి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు బండారి బాల్ రెడ్డి మాట్లాడుతూ పెట్రోల్ జరిగిన ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోనే 2500 మెజార్టీతో మల్లు గారి పద్మ నరసయ్య సర్ గెలుపొంది రికార్డ్ సాధించారని ఆయన నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి ఉన్నత చదువులు చదువు"కొని" స్థానికంగా ఉండి విద్యాసంస్థలను స్థాపించి ఎంతో మందిని విద్యావంతులు గా తీర్చిదిద్దినారని ఎస్ఎస్సి,ఇంటర్, డిగ్రీ,వరకు నిరుపేద విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ చెప్పారని అదేవిధంగా మండల కేంద్రంలో తన సొంత ఖర్చులతో వృద్ధుల అనాథ ఆశ్రమాని నెలకొల్పి మరింతో మందికి సేవలు అందిస్తున్నారని ఆయన సేవలను గంభీరావుపేట మండల ప్రజలతో పాటు మేజర్ గ్రామ పంచాయతీ ప్రజలు గుర్తించి సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో సర్పంచిగా గెలిపించినారని నరసయ్య సార్‌ను పద్మక్కను గతంలో జెడ్పిటిసి,ఎంపీపీ గా ఎంపీటీసీగా సర్పంచుగా నయా పైసా ఖర్చు పెట్టనియ్యకుండానే వారిని ప్రజలు గెలిపించారని ఆయన గుర్తు చేశారు.ప్రత్యర్థిపార్టీల వారు లక్షలు వెచ్చించినా ప్రజలు వారిని పక్కన పెట్టి నరసయ్య సార్‌ను పద్మక్కను గెలిపించి నారంటే వారి సేవానిరతి అనేది ఎంత గొప్పదో వారికి వచ్చిన మెజార్టే చెప్పకనే చెబుతుందన్నారు.నరసయ్య సార్ పద్మకు వచ్చిన మెజార్టీని ఈ ప్రాంతానికి చెందిన అమెరికాలో వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న వివిధ హోదాల్లో ఉద్యోగాలు చేస్తున్నవారు అధ్యాయనం చేస్తున్నారన్నారు.అత్యధిక మెజార్టీతో గెలిచిన నరసయ్య సార్‌ను పద్మక్కను వారు అభినందిస్తూ ప్రశంసలు కురిపించారు.గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని నర్సయ్య సార్ ను సర్పంచ్ పద్మక్క ను కోరారు,

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 24 :** ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ షఫీ ఉద్దీన్ ఆధ్వర్యంలో తేదీ 24.12.2025 బుధవారం రోజున ఉదయం 9 గంటలకు సంఘ పరిధిలో గల గ్రామమైన నారాయణపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఈరోజు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ప్రతిష్టాత్మకంగా ఆయిల్ ఫాం సాగు చేయడంపై చొరవ తీసుకుంటున్నది. ఇట్టి విషయంపై అవగాహన కల్పించడానికి గాను సహకార సంఘాల ద్వారా కూడా సదస్సును ఏర్పాటు చేయాలని ఆదేశాల మేరకు బుధవారం నారాయణపూర్ గ్రామంలో సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనది ఇట్టి సమావేశంలో ఆయిల్ ఫామ్ సాగు చేయుటకు ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీ విషయాలపై అదేవిధంగా సాగు చేసే విధానాలపై పాటించవలసిన పద్ధతులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఇట్టి సమావేశం లో గ్రామ సర్పంచ్ దొమ్మాటి నరసయ్య



ఉపసర్పంచ్ మోతే మధుసూదన్ రెడ్డి ఏఎంసి చైర్మన్ సబేర బేగం మండల విస్తరణ అధికారి శ్రీశైలం సహకార సంఘ కార్యదర్శి కిషోర్ కుమార్ సంఘ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కళాకారుల సాధకబాదకాల్లో

# పాలుపంచుకుందాం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 24 :** చిన్నాచిత కళాకారులకు ఆపదలో ఆదుకుందామని షార్ట్ ఫిలిం మూవీ కార్యవర్గం ప్రకటించారు.గోదావరిఖని లో జరిగిన షార్ట్ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ పెద్ద పల్లి జిల్లాకమిటీ ఆధ్వర్యంలో కమిటీ భవిషతు కార్యాచరణ మరియు కళాకారులకు ఏమి చేయాలో అలోచించి నిరయేంచికోవడం జరిగింది ఈ కార్యక్రమం లో తార ఆర్ట్స్ అధినేత సంకె రాజేష్. ప్రముఖ దర్శకులు వర్మ.చాల్లా ప్రవీణ్. శ్రీనివాస్ రావు. కొండేలా మారుతీ ముఖ్య అతిథులుగా హాజరై వారి సూచనలు,వారు కమిటీకి చేయూత నివ్వడానికి ముందుకు వచ్చి జిల్లా లో ప్రతి కళాకారుని గుండె సవ్వడి ఎస్ ఎం ఎ ఎ కావాలని దానికి వారు సహాయ సహకారాలు ఉంటాయని మాట ఇచ్చారు.దానివల్ల మా కళాకారుల కు నూతన ఉచ్చహాన్ని నింపారు.షార్ట్ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు కుమార్‌పటేల్,కార్యదర్శులు గురుమూర్తి,కోశాధికారి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు క్రిస్మస్ సంబరాలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 24 :** పెద్దపల్లి జిల్లా, పాలకుర్తి మండలం, ఘన్ శ్యాం దాస్ నగర్ గ్రామపంచాయితీ పరిధిలోని ప్రముఖ పాఠశాల అయిన "యూనివర్సల్ ఐ.ఐ.టి-ఫౌండేషన్ హైస్కూల్ లో క్రిస్టమస్ పండుగ సంబరాలు జరిగాయి. బుధవారం పాఠశాలలో ఈ వేడుకలు ఘనంగా జరుపుకోవడమైనది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాటలు, నృత్యాలు,ఉపద్రాలతో పండగ విశిష్టతను తెలియ జేసారు. విద్యార్థులు "శాంతాక్లాన్"వేషదారణ అందరిని అలరించింది.పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ ఇసాయిల్ మరియు ప్రధానాచార్యులు.సయ్యద్ అఫ్జల్‌ఈ సందర్భంగా మాట్లాడుతూ పండగ విశిష్టతను తెలియ జేస్తూ, భారతీయులు గా దండలోని పూలలాగా కలిసి మెలిసి ఉంటూ ఆదర్శంగా నిలవాలని వారి అమూల్యమైన సందేశం అందించారు. క్రిస్ట్మస్ చెట్టు అలంకరణ పాఠశాల ప్రాంగణానిక శోభాయమైనది.

## సింగసముద్రం ఆయకట్టు కాలువ పనులను ప్రారంభించిన సర్పంచ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 24 :** సింగసముద్రం ఆయకట్టు కాలువల పనులను జెసిబితో ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నరసింహులు ఉప సర్పంచ్ బందర్ బాల్రెడ్డి వార్డు సభ్యులు ఆయకట్టు రైతులతో కలిసి పంచాయతీ కార్యదర్శి బుధవారం టెంకాయలు కొట్టి ప్రారంభించారు.సింగ సముద్రం ద్వారా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని 1200 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే ప్రధాన కాలువ పనులను సత్సంగ సదనం వద్ద జెసిబి సహాయంతో బుధవారం సర్పంచ్ ఎలగందుల నరసింహులు ప్రారంభించారు.సింగ సముద్రం ప్రధాన కాల్వ మధ్య పడిన గండిని పూడ్చి వేయించి నీటీని వృధా కానివ్వమని ఆయకట్టును కాపాడుకుంటామని సర్పంచ్ నరసయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## టీజీ ట్రాన్స్కో 1535 యూనియన్ వైస్ చైర్మన్గా ప్రభుదాస్



**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 24 :** తెలంగాణ ట్రాన్స్ కో 1535 యూనియన్ వైస్చర్మన్‌గా ఊట్ల ప్రభుదాస్ ఏకగ్రీంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ ట్రాన్స్ కో 1535 యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా మెట్టు జాషువా ఎన్నిక కాగా, మండలం లోని ఎలుబాక గ్రామానికి చెందిన ఊట్ల ప్రభుదాస్ వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తన నియామకానికి కృషి చేసిన వ్యవస్థాపక అధ్యక్షులు వజీర్, రాష్ట్ర నాయకులు కల్లపు శ్రీనివాస్డి,రాష్ట్ర బీవీ జేఏసీ 1535 అధ్యక్షులు చందర్ సింగ్లకు ఈ సందర్భంగా ప్రభుదాస్ కృతజ్ఞతలు తెలియజేశారు.కాగా ఊట్ల ప్రభుదాస్ ప్రస్తుతం రామగుండం సబ్‌స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుదాస్ తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్ కో 1535 యూనియన్ వైస్ చైర్మన్గా ఎంపిక కావడంపట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## సైకిల్ రేస్ పోటీల్లో ప్రతిభ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 24 :** సింగరేణి లెవెల్ సైకిల్ రేస్ పోటీల్లో బుగ్గాజి ప్రతిభ కనబరిచారు.సింగరేణి లెవెల్ 3000మీ. సైకిల్ రేస్ పోటీలకు ఎన్నికైన కాంటెవాడ బుగ్గాజీ కి పలువురు అభినందనలు తెలిపారు. భూపాలపల్లిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన సింగరేణి ఆర్జీ3-భూపాలపల్లి రీజినల్ లెవల్ అథ్లెటిక్స్ మీట్ పోటీలలో మూడు కిలోమీటర్ల సైకిల్ రేస్ పోటీల్లో బుధవారం మొదటి స్థానంలో నిలిచి ఈనెల 30,31న శ్రీరాంపూర్ ఏరియాలో జరిగే సింగరేణి కంపెనీ లెవెల్ పోటీలకు ఎంపికైన ఆర్జీత్రీ ఏరియా ఓసి1 సేఫ్టీ డిపార్ట్మెంట్ జనరల్ అసిస్టెంట్ కాంటెవాడ బుగ్గాజీ కి ఆర్.జి త్రీ జి యం సుధాకర్ రావు కే నాగేశ్వరరావు తోపాటు కార్మికులు కొలిపాక సారయ్య మేకల మారుతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మంథని నియోజకవర్గ అభివృద్ధే ఆయన జపం

**-మంత్రి శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలుపుతున్న ప్రజలు**
**-హర్షం వ్యక్తం చేస్తున్న మంథని ప్రజలు**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) డిసెంబర్ 24 :** మందని నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే తమ ముందస్తు లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వివరించారు.ఒకేసారి 44 కోట్ల 95 లక్షలు విడుదల చేసి సంచలనం సృష్టించారు.రాష్ట్రంలోనే అద్భుతంగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పరిపాలనలో ముందుకు వెళు న్నారు.సంక్షేమమే పరమ విధిగా మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గానికి భారీగా నిధులు మంజూరు చేయించారు.మంథని నియోజకవర్గం లోని పలు అభివృద్ధి పనులకు 14 బీటి రోడ్లకు మంత్రి శ్రీధర్ బాబు సి ఆర్ ఆర్, డిఎంఎఫ్టి గ్రాంట్ల ద్వారా సుమారుగా 43 కోట్ల 93 లక్షల నిధులను మంజూరు చేయించారు. భారీగా నిధులు మంజూరు చేయించడం మంథని నియోజక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామి గా నిలిచేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు.నర్సింగా పూర్ నుండి పాత రేగుల గూడెం వరకు - 2.30 కోట్లు,పిడబ్ల్యుడి రోడ్ కాటారం నుండి సబ్ స్టేషన్ పల్లి వయా దుబ్బగూడెం వరకు-3 కోట్లు,మంథని మండలం నాగారం క్రాస్ రోడ్ నుండి వేంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు (కన్నాల గ్రామం మంథని మండలం) 2.50 కోట్లు, వల్లెంకుంట నుండి మానేరు వరకు (మల్హర్ రావు మండలం) 1.80 కోట్లు, పిడబ్ల్యుడి రోడ్డు గుమ్నూర్ నుండి పిడబ్ల్యుడి రోడ్డు కాకర్లపల్లి వయా దొంతులపల్లి వరకు డి ఎం ఎఫ్ టి నిధుల ద్వారా 3.75 కోట్లు, మహదేవ్ పూర్ నుండి గోదావరి వయా ఫకీర్ వాడ - 3 కోట్లు, హరిపురం నుండి పోతారం వయా ట్యాంక్ బండ్ - 2 కోట్లు, చిన్నఓదెల నుండి మానేరు వరకు - 1 కోటి వైడింగ్, స్ట్రెంథింగ్ రోడ్డు పెంచికల్ పేట్ నుండి ఎఫ్సీఐ గేట్ వరకు డి ఎం ఎఫ్ టి నిధుల ద్వారా 9.90 కోట్లు(పాతవి 4 కోట్లు), పిడబ్ల్యుడి రోడ్ నుండి విలోచవరం వయా అయ్యగారి చెరువు వరకు - 3.62కోట్లు,కన్నాల నుండి మల్లేపల్లి వరకు -1.82 కోట్లు పిడబ్ల్యుడి రోడ్ నుండి గోదావరి వయా పలిమెల - 3.24 కోట్లు, ఆర్ అండ్ బి రోడ్డు సుబ్బయ్యపల్లి నుండి ఆర్ అండ్ బి రోడ్డు ప్రతాపగిరి వరకు - 3.50కోట్లు, బిటి రోడ్డు బెగ్లూర్ నుండి గోదావరి వయా హనుమాన్ టెంపల్ వరకు (మహాదేవ్‌పూర్ మండలం) - 2.50 కోట్లను మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించారు.మంజూరైన 14 బీటీ రోడ్లకు సంబంధించిన అభివృద్ధి పనులకు గాను 43 కోట్ల 93 లక్షల రూపాయల సి ఆర్ ఆర్ గ్రాంటు నిధుల నుండి మంత్రి శ్రీధర్ బాబు పంచాయతీ రాజ్,రూరల్ డెవలప్మెంట్ (రోడ్స్) డిపార్ట్మెంట్ నుండి మంజూరు చేయించారు. మంజూరైన 14 బీటీ రోడ్లకు సంబంధించిన గ్రామాలలోని ప్రజలు,ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గౌరవ ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి సహకరిస్తాం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 24 :** గ్రామాల అభివృద్ధిలో తమ వంతుగా సహకరిస్తామని బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్ పేర్కొన్నారు.బుధవారం కమాన్ పూర్ ఎంపీడీవో ప్రియాంక ని సన్మానించినబీఎస్పీ నాయకులు ఘనంగా సన్మానించారు.కమాన్ పూర్ ఎంపీడీవో గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రియాంకని మర్యాదపూర్వకంగా కలిసి వారినీ సాల్వాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ జనగామ రవికుమార్ జిల్లా కోశాధికారి పులిపాక బొంద్యాలు జిల్లా కార్యదర్శి నక్క తిరుపతి నియోజకవర్గ కార్యదర్శి పూరేళ్ళ రాజేష్ సన్మానించారు.

## ఎమ్మెల్యే "కౌశిక్ రెడ్డి" కాలికి నొప్పి

**-పదిరోజుల విశ్రాంతి**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, డిసెంబర్ 24 :** ఇటీవల హైదరాబాద్లో ఓ కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాలు బెణికింది. దీంతో ఆయనను పదిరోజుల విశ్రాంతి తీసుకోవాలని అయన ఫిట్ నెస్ పర్యవేక్షించే వైద్యులు సూచించారు.ఎమ్మెల్యే కౌశిక్ అభిమానులకు ఫోన్లో అందుబాటులో ఉంటున్నారని, అధికారులతో ప్రజల సమస్యలపై మాట్లాడుతున్నారని, కానీ నేరుగా కలవడం లేదని అయన కార్యాలయ వర్గాలు తెలిపాయి.కొత్త సర్పంచులను అయన ఫోన్లో అభినందిస్తున్నారు. ప్రజాసేవలో నిమగ్నం కావాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అయన కొత్త సర్పంచులను కోరారు. ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కొత్త పాలక వర్గాలను తన సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని అయన హామీ ఇచ్చారు.

# టిఆర్ఎస్‌డి రాష్ట్ర సమావేశాన్ని విజయవంతం చేయండి

**-జిల్లా అధ్యక్షులు డా.వాసంపల్లి ఆనంద్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 24 :** తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం జనవరి మొదటి వారంలో హైదరాబాద్‌లో జరగనున్నందున పెద్దపల్లి జిల్లా ముఖ్య నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షులు డా.వాసంపల్లి ఆనంద్ బాబు పిలుపునిచ్చారు.బుధవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్‌తో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్‌డి విధి విధానాలు నచ్చి జిల్లాలో పెద్ద ఎత్తున నాయకులు, కుల సంఘాలు, మహిళలు, యువకులు పార్టీలో చేరడం గర్వకారణమన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన మోసపూరిత హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. జిల్లాలో ప్రజా సమస్యలపై టిఆర్ఎస్‌డి పార్టీ పోరాడటానికి సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో నాయకులు గొట్టే రామరాజు, చిలుముల సంతోష్ కుమార్, సంపత్, శివ, మహిళా నాయకురాలు పుల్లూరి విజయ, తదితరులు పాల్గొన్నారు.

# మనుష్యులు ధర్మంతో బ్రతకడం నేర్చుకోవాలి

**-సిరిసిల్ల ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో భగవద్గీత పుస్తక వితరణ**
**-సిరిసిల్ల ఇస్కాన్ టెంపుల్ ఇన్చార్జి ప్రాణనాథ్ అచ్యుత ప్రభుదాస్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 24 :** మనుష్యులు లోకంలో ధర్మంతో బ్రతకడం నేర్చుకోవాలని సిరిసిల్ల ఇస్కాన్ టెంపుల్ ఇన్చార్జి ప్రాణనాథ్ అచ్యుత ప్రభుదాస్ పిలుపునిచ్చారు.సిరిసిల్ల ఇస్కాన్ టెంపుల్ ఇన్చార్జి ప్రాణనాథ్ అచ్యుతా ప్రభుదాస్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బుధవారం భగవద్గీత పుస్తక వితరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సిరిసిల్ల ఇస్కాన్ టెంపుల్ ఇన్చార్జి ప్రాణనాథ్ అచ్యుత ప్రభుదాస్ మాట్లాడుతూ 5500 సంవత్సరాల పూర్వం శ్రీకృష్ణ భగవానుడు లోక కళ్యాణార్థం భగవద్గీతను అందించారన్నారు.మనలను బాధల నుంచి తప్పించడం కోసం ఇస్కాన్ వారు డిసెంబర్ మాసం మొత్తం గీత జయంతి ఉత్సవాలను జరుపుతుందన్నారు. అందులో భాగంగా గీతా జయంతి సందరరేగా 17% డిస్కౌంట్ తో భగవద్గీత పుస్తకాలను వితరణ చేయడం జరిగిందన్నారు. మానవుల్లో ధర్మం లేకపోతే పశువుతో సమానం అన్నారు. జంతువులు తింటాయి మనిషి కూడా తింటాడు. జంతువులు మాట్లాడవ్‌మనిషి మాట్లాడుతాడు కాబట్టి భగవంతుని నిత్యం ధ్యానిస్తూ ముక్తిని పొందాలన్నారు.సనాతన ధర్మం కోసం ఎల్లారెడ్డిపేట కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు

**హరే కృష్ణ హరే కృష్ణ**
**కృష్ణ కృష్ణ హరే హరే**
**హరే రామ హరే రామ**
**రామ రామ హరే హరే** సంకీర్తనం చేశారు.ఈ కార్యక్రమంలో కోడెం అశోక్ ప్రభు ,పులి రమేష్ స్వామి ప్రభు, ధర్మాత్మా ప్రభు,వైకుంఠ పురుషోత్తం ప్రభు, సనుగుల ఈశ్వరా ప్రభు,చకిలం నారాయణ ప్రభు, బలరాం దాస్ ప్రభు,పారిపల్లి సంజీవ్ రెడ్డి మహిళా భక్తులు పాల్గొన్నారు,

### ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని తీసుకుని

# గ్రామంలో అహర్నిశలు కృషి చేయాలి

**-రేపా సభలో వక్తలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 24 :** గ్రామ పంచాయితీ ఎన్నికలలో గెలుపొందిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సర్పంచులు, ఉప సర్పంచ్లు ,వార్డు సభ్యులను రేపా (రెడ్డి ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) ఎల్లారెడ్డిపేట మండల శాఖ ఆధ్వర్యంలో సాద వెంకటరెడ్డి ఫంక్షన్ హాలులో బుధవారం ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, రేపా అధ్యక్షుడు మోతె దేవి రెడ్డిలు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని తీసుకుని గ్రామంలో మౌలిక సమస్యలను తీర్చడానికి అహర్నిశలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు ఇల్లెందుల గీతాంజలి, కల్లూరు బాపురెడ్డి, నాగేల్లి వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ లుగా మోతే మధుసూదన్ రెడ్డి, బంధారపు బాల్రెడ్డి, కొండాపురం వెంకట్ రెడ్డి,గూడ నారాయణరెడ్డి, పొన్నాల మణెమ్మ, 12 మంది వార్డు సభ్యులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో రేపా ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు కోల బాపురెడ్డి,కోశాధి కారి యమగొండ , బాల్రెడ్డి సహాయ సలహాదారులు గుండాడి లింగారెడ్డి, మోతే మల్లారెడ్డి, నిమ్మ నారాయణరెడ్డి, జర్నలిస్ట్ నిమ్మ బాలచందర్ రెడ్డి, ముత్యాల వెంకటరెడ్డి, గుండాడి వెంకట్ రెడ్డి,ఉచ్చిడి శరత్ రెడ్డి,సాదు మహేందర్రెడ్డి,పారుపేల్లి రామ్ రెడ్డి, పాశం వెంకట్ రెడ్డి,రావుల మల్లారెడ్డి, వెంకట నరసింహారెడ్డి, పాతూరి రామేశ్వర్ రెడ్డి,బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి ,తాడ ప్రభాకర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, రాగుల ఎల్లారెడ్డి,వంగ దేవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కమీషన్ చెక్కులు అందించిన విప్, ఇంచార్జి కలెక్టర్

**-రూ. 9 కోట్ల 77 లక్షలకుపైగా విలువైనవి ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ బాధ్యులకు పంపిణీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట డిసెంబర్ 24 :** జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసిన ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ బాధ్యులకు కమీషన్ చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో పంపిణీ చేశారు.జిల్లాలో ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్,డీసీఎంఎస్ ఆధ్వర్యం లో ఖరీఫ్ 2023-24 సీజన్ లో ధాన్యం కొనుగోలు చేయగా, ఇంకా 30శాతం కమీషన్‌రూ. 1,90,73,487, అలాగే రబీ సీజన్లో 2023- 24 లో 2,62,446 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. 100శాతం కమిషన్ రూ. 7,86,91,920 విలువైన చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్,అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పంపిణీ చేశారు. మొత్తం రూ. 9 కోట్ల 77 లక్షలకుపైగా విలువైనవి అంద జేశారు.కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, డీఎం రజిత,డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, అడిష నల్ డీఆర్డీఓ శ్రీనివాస్, డీసీఎం ఎస్ ఇంచార్జి శ్రీనివాస్,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామిక తెలంగాణ కోసం తన్లాడిన నేత ఆకుల భూమయ్య

**-స్వగ్రామంలో 12 వ వర్ధంతి**
**-పాల్గొన్న సంఘాల నేతలు, కుటుంబసభ్యులు**
**-12వ వర్ధంతి కాచాపూర్ గ్రామంలో నివాళులు అర్పించిన ప్రజా సంఘాల నాయకులు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 24 :** తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తన వంతు కృషి చేసిన గొప్ప నాయకుడు ఆకుల భూమయ్య ను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య, పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి లు ఈ సందర్భంగా మాట్లాడుతూ 1950 లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేటి పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించిన భూమయ్య నాయకత్వ లక్షణాలతో విద్యార్థి దశలోనే ప్రగతిశీల ఉద్యమాలలో భాగమయ్యాడని అన్నారు . సీమాంధ్ర భూస్వామ్య పెట్టుబడి విధానాల వల్ల 1964లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉపందుకున్న తరుణంలో మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచనా విధానం పట్ల అప్పటికే సమగ్ర అవగాహన కలిగి ఉన్న భూమయ్య 1969 లో ఉవ్వెత్తున ఎగిసి పడిన తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం అనుభవించాడని అన్నారు.1978లో వరంగల్‌లో B.Ed పూర్తి చేసి ఉపాధ్యాయునిగానే కాకుండా ఉద్యమకారుడిగా నాడు జరుగుతున్న రైతాంగ ఉద్యమానికి , జగిత్యాల జైత్రయాత్రకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ, తెలంగాణ ప్రాంతానికి A.P.T.F. ను ఉద్యమ సహచర మిత్రులతో కలిసి ఆహ్వానించి పది జిల్లాల లో నిర్మాణం చేయడం కోసం తీవ్ర కృషి చేశారు. శాస్త్రీయ విద్యా విధానం ద్వారానే పేద విద్యార్థులకు మేలు జరుగుతుందని ఉద్యమ మిత్రుల కోరిక/ నిర్ణయం మేరకు D. T. F ఉపాధ్యాయ సంఘం ఏర్పాటు లో కీలక భూమిక వహించాడని అన్నారు.ఉచిత నిర్బంధ విద్య అవసరం గురించి విస్తృతంగా ప్రచారం గావించాడు. 1990లో తెలంగాణ ఉద్యమం ఉధృ తం అవుతున్న సందర్భంలో భౌగోళిక తెలంగాణ ద్వారా కాకుండా ప్రజాస్వామిక తెలంగాణ ద్వారా మాత్రమే తెలంగాణ ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని గ్రహించి 1997 డిసెంబర్ 28,29 న వరంగల్ లో జరిగిన వరంగల్ డిక్లరేషన్ ప్రజాస్వామిక తెలంగాణ చారిత్రక సదస్సు ఏర్పాటులో కీలకపాత్ర వహించాడని,అలాగే 1998 జులై 6,7 లో ప్రజాస్వామిక తెలంగాణ పునాదిగా ఏర్పడిన తెలంగాణ జనసభ కు కన్వీనర్ గా ఎన్నుకోబడ్డారని అన్నారు.తెలంగాణ JAC సమన్వయ కమిటీ కి నాయకుడిగా ప్రజాస్వామిక తెలంగాణ కై ఏర్పడ్డ తెలంగాణ ప్రజా ఫ్రంట్ కు ఉపాధ్యక్షునిగా, తర్వాత అధ్యక్షులుగా ఎన్నికై ఉద్యమాన్ని ఉద్ ృతం చేయడం లో ముఖ్య భూమిక పోషించారని అన్నారు.భౌగోళిక తెలంగాణ ఏర్పాటు తర్వాత ప్రజాస్వామిక తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేస్తాడనే భయంతో ఆనాటి సీమాంధ్ర పెట్టుబడిదారి ప్రభుత్వం నడుస్తున్న తెలంగాణ పత్రిక ఆధ్వర్యంలో తెలంగాణ చారిత్రక పత్రాలను ఆవిష్కరించి ఒంటరిగా స్కూటర్ పై వెళ్తున్న భూమయ్యను డిసెంబర్ 24,2013 నా రాత్రి 10 గంటలకు టిప్పర్ తో గుద్ది హత్య చేయించిందని ఆరోపించారు . ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ఈ హత్యపై హై కోర్ట్ సిట్టింగ్ జడ్జ్ చే న్యాయ విచారణ జరిపించి దోషులను శిక్షించాలని డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మధ్య భారతంలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తున్నదని అందులో భాగంగానే ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలని హననం చేస్తున్నారని ఆరోపించారు.ఆదివాసీ ప్రాంతాల్లో సైనిక క్యాంపులను ఎత్తివేయాలని, ఆదివాసీ చట్టాలు పేసా, 1/70, 5,6 షెడ్యూల్ అమలు చేయాలని డిమాండ్ చేసారు.రాష్ట్రంలో ఆరు గ్యారంటీ లు, ఏడవ గ్యారంటీ గా ప్రజాస్వామ్య పరిరక్షణ హామీగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా సమస్యలను పరిష్కరించాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, విద్యార్థి, యువజన నాయకులు ఉద్యమించాలని అదే అమరుడు భూమయ్య కు నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శ పులిపాక రవీందర్,తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు గాండ్ల మల్లేశం,జిల్లా కమిటీ సభ్యులు కె.రాజు, బి. సుధాకర్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి ముడిమడుగుల మల్లన్న,పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు,నారా వినోద్ పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులు రెడ్డిరాజుల సంపత్, బండి శంకర్,తెలంగాణ ప్రజా ఫ్రంట్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి పార్వతి,ఇతర ప్రజా సంఘాల నాయకులు సతీష్, నరేష్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ వాటర్ మెన్‌కు ఆర్థిక సహాయం చేసిన సర్పంచ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట డిసెంబర్ 24 :** ఎల్లారెడ్డిపేట అరుణప్రభ న్యూస్.ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లికి చెందిన గ్రామపంచాయతీ వాటర్ మెన్ నరసయ్యకు ప్రమాదవశాత్తు కాలు విరిగి ఇంటిలో విశ్రాంతి తీసుకుంటుండగా గ్రామ నూతన సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ నరసయ్య ఇంటికి వెళ్లి ఆయననుపరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.నర్సయ్యకు అవసరమయిన మందులు అందిస్తానని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరల పంపిణీ



**చురకలు విలేకరి,హనుమకొండ, డిసెంబర్ 24 :** క్రిస్మస్ సందర్భంగా పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని చీరలు పంపిణీ చేశారు. 31వ డివిజన్ న్యూ శాయంపేటలో భాగంగా రైల్వే గేట్ ఇందిరమ్మ కాలనీ,రామప్ప కాలేజ్ దగ్గర ఉన్న ఎస్సీ కాలనీ లోని మహిళా సోదరిమణులకు అందరికీ(సుమారుగా 600 మందికి) క్రిస్మస్ పండుగ కానుకగా గౌరవ కార్పొరేటర్ మామిండ్ల రాజు తన సొంత ఖర్చులతో చీరలు పంపిణీ చేసినారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సురేందర్, నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా అటల్ బిహారీ వాజ్ పేయ్ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 24 :** భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయ్ శతజయంతి అటల్ స్మృతి వర్స్ డిసెంబర్ 24 నుండి 31 వరకు జరిగే ఉత్సవాల్లో భాగంగా బుధవారం ధర్మపురి బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద అటల్ బిహారీ చిత్రపటానికి పూలమాలవేసే నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, కమలాపూర్ గ్రామ సర్పంచ్ కుమ్మరి తిరుపతి, జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవన్, పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుమందాస్ సత్య నారాయణ, కోడుగంటి కిరణ్, సీనియర్ నాయకులు పల్లెర్ల సురేందర్, స్తభంకడి శ్యామ్, పోగుల గుండన్న, నారవేణి మూర్తి, అప్పం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సుంకు మధుసూదన్, కార్యదర్శులు ఠాగూర్ రాకేష్, కలకోట రాజు, బీజేవైఎం నాయకులు మండలోజీ సూరజ్, సోమిశెట్టి శివ సాయి, ఆనందాస్ నవీన్, సోషల్ మీడియా కన్వీనర్ కశెట్టి హరీష్, బండారి గణేష్ ఆసం సురేష్ మరియు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కలిసిన ఇటిక్యాల పాలకవర్గం



**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 24 :** నూతనంగా ఎన్నికైన రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామ సర్పంచ్,వార్డు సభ్యుల పాలకవర్గం మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బుధవారం మర్యాదపూర్వం కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ,వార్డు సభ్యులను మాజీ మంత్రి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇటిక్యాల గ్రామ అభివృద్ధికి తాను చేసిన అభివ ృద్ధి కార్యక్రమాలను పాలకవర్గాన్ని తెలుపుతూ భవిష్యత్తులో గ్రామ అభివృ ద్ధికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ సాయి రెడ్డి, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ కొమ్ము రాధ ఆదిరెడ్డి, నాయకులు బొడ్డం అంజిరెడ్డి, ఏలేటి జలంధర్ రెడ్డి, శ్రీనివాస్, రాజు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలకు చర్చీలు ముస్తాబు

## -నేడు యేసుక్రీస్తు జన్మదినం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 24 :** యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రైస్తవులు జరుపుకునే అతిపెద్ద పండుగ క్రిస్మస్ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఈ పండుగను అంగరంగ వైభవంగా క్రైస్తవ సోదరులు జరుపుకునే పండుగ ఇది. క్రైస్తవులు దీన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు. యేసుక్రీస్తు జన్మించి దాదాపు రెండువేల ఇరవై ఐదు సంవత్సరాలు దాటిన ఆయన కరుణామయునిగా, దయామయునిగా ఆయన క్రైస్తవుల ఆరాధనలు అందు కుంటున్నారు. డిసెంబర్ మొదటివారం నుంచి క్రైస్తవుల గృహాలలో,చర్చిలలో క్రిస్మస్ సందడి నెలకొంటుంది.ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 25న క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకునే యేసుక్రీస్తు పుట్టిన రోజు పండుగ క్రిస్మస్ వేడుకల ను జరుపుకునేందుకు మంథని డివిజన్ పరిధిలోని క్రైస్తవులు సిద్ధమయ్యారు. డివిజన్ కేంద్రంలోని సీయోను చర్చి, ఆర్.సీ.ఎం, బేతేలు ప్రార్థన మందిరం, గ్లోరియస్ ప్రార్థన మందిరం చర్చిలతో పాటు ఏక్లాస్ పూర్,శ్రీరామ్‌నగర్, ధర్మారం,బిట్టుపల్లి,గాజులపల్లి, తోటగోపయ్యపల్లి,దుబ్బపల్లి, మల్లారం, సిరిపురం గ్రామాల్లోని చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్రైస్తవుల ఇళ్లపై,చర్చిలపై క్రిస్మస్ ట్రీలు, నక్షత్రాలు ఏర్పాటు చేయడంతో చూపరులను ఆకట్టు కుంటున్నాయి. క్రైస్తవుల్లో ప్రతి ఇంటి పైన నక్షత్రం




గుర్తును పోలిన స్టార్లను క్రిస్మస్ ట్రీలను ఏర్పాటు చేసుకున్నారు.డివిజన్ పరిధిలోని పలు చర్చిలలో 24న అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు.డిసెంబర్ 25న చర్చిలలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి పండుగను సంబరంగా జరుపు కుంటారు.ఈ వేడుకలు 25 క్రిస్మస్ పండుగతో ప్రారంభమై 30, 31న ఉపవాస కూడికలు నిర్వహించి జనవరి 1న నూతన సంవత్సర వేడుకలతో ముగుస్తాయి.

**విద్యుత్ దీపాలతో అలంకరణ... సంబరంగా వేడుకలు....**

క్రిస్మస్ కు పది రోజుల ముందు నుంచే క్రైస్తవులు ఇంటిపై నక్షత్రం స్టార్ ఏర్పాటు చేసుకుంటారు. చర్చిల్లో కూడా పెద్ద స్టార్లు,వివిధ అలంకరణల తో చర్చిలను అందంగా తీర్చిదిద్దుతారు. ఈ నేపథ్యంలో మార్కెట్లో క్రిస్మస్ ట్రీలు, స్టార్స్, శాంతాక్లాస్, డ్రెస్ లకు డిమాండ్ పెరిగింది. సంవత్సరం క్రైస్తవ సోదరులు పెద్ద ఎత్తున క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్నారని వ్యాపారులు చెబుతున్నారు. అలాగే బేకరీలకు కూడా క్రిస్మస్ కేక్ లకోసం పెద్ద ఎత్తున ఆర్డర్లు వస్తున్నట్లు బేకరీ యాజమానులు తెలిపారు. ఈ స్టార్స్ కు భారీగా డిమాండ్ ఏర్పడింది. క్రీస్తు పుట్టుకను సూచించే నక్షత్ర నమూనాను ఇళ్లపై అమర్చుకొని,క్రీస్తును తమ నివాసంలోకి ఆహ్వానిస్తున్నట్లుగా క్రైస్తవ సోదరులు భారీ ఎత్తున పండుగను సంబరంగా జరుపుకుంటారు.

**డిసెంబర్ మొదటి వారం నుండే క్యారల్స్ సందడి ....**

ప్రతి సంవత్సరం క్రైస్తవులు డిసెంబర్ మొదటి వారం నుండి చివరి వారం వరకు ప్రతి ఇంటికి తిరుగుతూ పిల్లలకు బహుమతులు, చాకోలేట్స్ పంచుతూ సంబరంగా జరుపుకునే విధానాన్ని క్యారల్స్ సందడి అని అంటారు.అనేక సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తోంది.

**యేసుక్రీస్తు దీవెనలు ప్రతీ ఒక్కరిపై ఉండాలి**

**ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్**

ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది వేడుకలను ప్రభుత్వం నిర్వ హించడం సంతోషంగా ఉంది. క్రైస్తవుల ఆరాధ్యుడు యేసుక్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరిపైన ఉండాలి.ఆయన ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలి.రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల మనోభావాలను గుర్తించి ప్రభుత్వం అధికారకంగా హిందు, ముస్లిం,క్రైస్తవుల పండుగలను అధికారికంగా నిర్వహిస్తోంది. ఆయా సామాజిక వర్గాల్లోని పేదలకు అవసరమైన సాయం అందిస్తూ ప్రతి కుటుంబంలో పండుగ వాతావరణం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు.మంథని నియోజక వర్గంలోని అన్ని చర్చిలలో క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపు కోవడానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నామని ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ తెలిపారు.



# ప్రజాస్వామ్యానికి పత్రికలే పట్టుకొమ్మలు



## -రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 24 :**

ప్రజాస్వామ్యానికి పత్రికలే పట్టుకొమ్మలు అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో బుధవారం రాత్రి ఆంధ్రప్రభ 2026 క్యాలెండర్ ను కరీంనగర్ ఆంధ్రప్రభ బ్రాంచ్ మేనేజర్ ముస్త్యాల రవి కిషోర్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రభ పత్రిక నిజాన్ని నిర్భయంగా రాస్తుందని పేర్కొన్నారు. చరిత్ర గల పత్రిక ఆంధ్రప్రభ అని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. 80 సంవత్సరాలు పైగా చరిత్ర గల పత్రిక ఆంధ్రప్రభ నేడు ప్రజల్లో నాటకపోయిందని స్పష్టం చేశారు. ఇప్పటికీ సైతం చాలావరకు పాఠకులు ఆంధ్రప్రభను ఇష్టపడి చదువుతారని అన్నారు. ఈ ఆవిష్కరణలో ఆంధ్రప్రభ మంథని ఆర్సి ఇంచార్జ్ అంకరి కుమార్, మంథని టౌన్ మరియు రూరల్ రిపోర్టర్లు రవీందర్లు, రామగిరి విలేఖరి బొల్లవరం విజయ్, కమాన్ పూర్ ఆంధ్రప్రభ విలేకరి జబ్బర్ ఖాన్, తోపాటు కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, ముత్తారం కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ గుప్తా, మాజీ జెడ్పీటీసి చొప్పరి సదానందం, తోపాటు దాసరి శివ, తీగల సమ్మయ్య , గోవిందుల పద్మ, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగు సత్యంను పరామర్శించిన మాజీ ఎంమ్మెల్యే ఆరెపల్లి మోహన్

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 24 :** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ గ్రామానికి చెందిన ఎలక్ట్రిసిటీ ఉద్యోగి



మెర్గు సత్యం తండ్రి ఇటీవల మరణించారు.ఈ విషయాన్ని తెలుసుకొని వచ్చి మెరుగు సత్యంను వారి కుటుంబాన్ని బుధవారం మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆరెపల్లి మోహన్,కాంగ్రెస్ పార్టీ చేనేత సెల్ జిల్లా అధ్యక్షులు గోనే ఎల్లప్ప బుధవారం పరామర్శించారు.

# సీఎంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

## -పెన్షనర్ల నిరాహార దీక్షలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 24 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి పెన్షనర్ల బకాయిల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్ అన్నారు.బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు రేవా అధ్యక్షులు నరేందర్ రావు, ప్రధాన కార్యదర్శి ఎన్నం రాంరెడ్డిల ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జగిత్యాల జిల్లా



కేంద్రంలో నిరాహార దీక్ష చేపట్టారు. బకాయిల సాధన కొరకు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరై మద్దతు తెలిపారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అన్ని సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, పెన్షనర్ల బకాయిల విషయమై చర్చిస్తానన్నారు. ఎంత ఆర్థిక భారం ఉన్న ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి విషయంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి జెడ్పిటిసి స్థాయి నుండి ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే,ఎంపీ, ఇప్పుడు తెలంగాణకు సీఎంగా బాధ్యతలు చేపట్టి, ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు రెండేళ్లుగా సమర్థవంతమైన ప్రజాపాలన అందిస్తున్నారని కొనియాడారు.ముఖ్యమంత్రితో తనకున్నా చనువుతో పెన్షనర్ల బకాయిల విషయమై మాట్లాడి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్




**చురకలు విలేఖరి,కరీంనగర్, డిసెంబర్, 24 :** కరీంనగర్ పట్టణం అశోక్ నగర్ బిజెపి నాయకులు, మాజీ కార్పొరేటర్ జీవి రమణ ఉమారాణి ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సరం నూతన క్యాలెండర్ ను బుధవారం రోజున కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటరమణ , సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, ఈస్ట్ జోన్ అధ్యక్షులు అవదుర్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా గుడుంబా అమ్ముతున్న వారిపై కేసు నమోదు

## -12 లీటర్ల గుడుంబా స్వాధీనం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 24 :** అక్రమంగా గుడుంబా అమ్ముతున్న ఇద్దరిపై కేసు నమోదు చేసి 12 లీటర్ల గుడుంబా స్వాధీనం



చేసుకున్నట్లు ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు, బుధవారం ఉదయం 11 గంటలకు నారాయణపూర్ గ్రామంలో కొందరు వ్యక్తులు గుడుంబా అమ్ముతున్నారని సమాచారం రాగా నారాయణపూర్ గ్రామం ఎస్ ఐ రాహుల్ రెడ్డి తన సిబ్బందితో వెళ్లి అనరాసి పోచమ్మ, అనరాసి రామవ్వ ఇళ్ళలో తనిఖీ చేయగా వారి వద్ద నుండి సుమారు 12 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. గుడుంబా ఎవరు అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రాహుల్ రెడ్డి తెలిపారు.